# అందరి వాడు రవూఫ్..

**- నేటి పాత్రికేయులకు ఆదర్శం**

**- సీనియర్ పాత్రికేయులు రవూఫ్ సంస్మరణ సభలో పలువురు వక్తలు**

పెనుకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త



మాట్లాడుతున్న బికె.పార్థసారధి

సీనియర్ జర్నలిస్ట్ రవూఫ్ అందరివాడు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద పెనుకొండ జర్నలిస్టు యూనియన్, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలోసహకార శక్తి పక్ష పత్రిక సంపాదకులు, సీనియర్ జర్నలిస్టు రవూఫ్ సంస్మరణ సభ



మాట్లాడుతున్న సవిత



ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

నిర్వహించారు. ముందుగా రవూఫ్ చిత్రపటానికి పూలమాలలో వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్టు రవూఫ్ మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. 40 ఏళ్ల నుంచి జర్నలిజంలో కొనసాగుతూ ప్రజా సమస్యలపైన నిరంతరం పోరాటం చేసేవాడు అన్నారు. యువత, ప్రజా సంఘాల నాయకులను ఉద్యమాల్లోకి తీసుకువచ్చి వారికి అండగా నిలిచేవాడన్నారు. ఎవరికీ ఏ సమస్య వచ్చినా ముందుండి ధైర్యం చెప్పి కూడా అధైర్య సలహాలు సూచనలు ఇచ్చేవాడని కొనియాడారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం పెనుకొండ జర్నలిస్టు యూనియన్ తరపున రవూఫ్ కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందించారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత, వైఎస్ఆర్‌సిపి మండల పార్టీకన్వీనర్ నాగులూరు బాబు, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం, సిపిఐ నాయకులు హరి, శ్రీరాములు, సమత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు పెద్దన్న, రామాంజినేయులు, మూర్తి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్పంచుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

**- గ్రామాల అభివృద్ధి తెలుగుదేశంతోనే**

**- టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత**

పెనుకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త



మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత

సర్పంచుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో సర్పంచులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. గ్రామ పంచాయితీల్లో దొంగల పడ్డారని ఎద్దేవా చేశారు. ప్రజలచేత ప్రత్యక్ష ఎన్నికైన సర్పంచులు ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. పంచాయితీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమై పోయిందని, ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ వాలెంటీర్లను గ్రామ సచివాలయాలను 73, 74వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243 జి, 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న ప్రకారం గ్రామ పంచాయితీలలో విలీనంచేసి, సర్పంచుల ఆధ్వర్యంలో అన్నిరకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. మాగెచెరువు సర్పంచు నరసింహులు మాట్లాడుతూ.. గ్రామాల్లో త్రాగడానికి త్రాగునీరు, రోడ్లు, లైట్లు, డ్రైనేజీలులేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన వాపోయారు. కంబాలపల్లి సర్పంచు మంజు మాట్లాడుతూ.. రాజ్యాంగబద్దంగా చట్టబద్ధంగా, న్యాయబద్దంగా గ్రామ పంచాయితీలకి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వలేదన్నారు. స్థానిక ఆదాయ వనరుల ద్వారా వచ్చే సొంత నిధులను, కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి విడుదల చేసిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులను వేల కోట్ల రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించి సొంతపథకాలకు దారి మళ్లించుకుందని విమర్శించారు. అనంతరం గోనిపేట సర్పంచు మాట్లాడారు. ఈకార్యక్రమంలో మాధవ నాయుడు మాజీ జడ్పిటిసి వెంకటరమణ, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు డివి ఆంజినేయులు, బాలాజీ నాయక్ హనుమంతు, 'సానిపల్లి వెంకటేష్, మద్దిలేటి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి జూడో పోటీలకు 6 మంది నసనకోట విద్యార్థులు ఎంపిక

రామగిరి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు 6 మంది నసనకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నవంబర్ 10, 11 తేదీల్లో ఆర్‌డిటి స్టేడియంలో జరిగిన జూడో జిల్లాస్థాయి సబ్ జూనియర్ పోటీలలో బాయ్స్ గర్ల్స్ విభాగాలలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సెకండ్ ప్లేస్ వచ్చింది. 6 విద్యార్థులు 3 బాలురు, 3 బాలికలు డిసెంబర్ 9వ తేది నుంచి 11వ తేది వరకు తిరుపతిలో జరిగే సబ్ జూనియర్స్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 36 కెజిల విభాగంలో కావ్యశ్రీ, 44 కెజిల విభాగంలో గానశ్రీ, 57 కెజిలు విభాగంలో మేనక, 30 కెజిల విభాగంలో రఘురామ్, 60కెజిల విజయరాజు, 90 కెజిల విభాగంలో ముద్దనకృష్ణ ఎంపికయ్యారని పిడి ఛామంతి తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో బాగా ఆడి జాతీయస్థాయి పోటీలకు ఎంపికవ్వాలని పాఠశాల హెచ్ఎం నాగరత్న, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

# రాగి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఏపి సివిల్ సప్లై అధికారి అశ్వర్థనారాయణ

అగళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



రాగి కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తున్న దృశ్యం

రైతులకు ప్రభుత్వం విత్తన రాగిని ఇవ్వడం తో పండించిన రాగిని కూడా రైతుల నుంచి కొనుగోలు చేస్తోంది. విత్తనరాగిని సబ్సిడి ధరలతో అందజేస్తోంది. రైతుల నుంచి ఒక క్వింటాలు రాగిని 3846 రూపాయల ప్రకారం కొనుగోలు చేస్తున్నట్లు ఏఓ శేఖర్‌నాయక్, ఏఈఓ దిల్షాద్ తెలిపారు. ఈ రాగి కొనుగోలు కేంద్రాన్ని ఏపి సివిల్ సప్లై అధికారి అశ్వర్థనారాయణ పరిశీలించారు. రైతులుపండించిన రాగులను ఈకొనుగోలు కేంద్రంలోఅమ్మితే రైతులకు ఎంతోఉపయోగకరంగా ఉంటుందన్నారు. రవాణాఖర్చులు, అలాంలటివిఉండవని కొనుగోలు కేంద్రాని కి అమ్మితే 48 గంటల్లో రైతుల ఖాతాల్లోకి ఆ డబ్బులు జమా అవుతాయని తెలిపారు.

# రామాలయానికి భూమి పూజ

**- కోటి అంచనా వ్యయంతో నిర్మాణం**

**- భూమి పూజ సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న పురోహితులు**

అగళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



రామాలయం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అగళి బ్రాహ్మణ వీధిలో నూతనంగా రామాలయ నిరార్మణానికి భూమి పూజ కార్యక్రమాని శాస్త్రోక్తంగా శుక్రవారం జరిగింది. కోటి రూపాయల అంచన వ్యయంతో నూతన ఆలయాన్ని చేపట్టనున్నట్లు కరణం లేట్ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ఈ నిర్మాణం చేపట్టారు. కోటి రూపాయలతో నిర్మాణం చేపట్టనున్నట్లు కరణం కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ భూమిపూజా కార్యక్రమంలో పురోహితులు రఘురామ్‌శాస్త్రి, సుబ్రహ్మణ్యశాస్త్రి, నారాయణశాస్త్రి, సీతారామశాస్త్రి, వైభవ్ శాస్త్రిలు ఘనంగా పూజలు నిర్వహించారు. శంకుస్థాపన సందర్భంగా దేవతా నిర్మాణానికి సంబంధించి శాస్త్రోక్త పూజలను పురోహితులు ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ, స్వస్తి పుణ్యహవచన, వాస్తు పూజ, రఘుఆరాధన, శంకుస్థాపన పూజ తదితర పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు హాజరయ్యారు. హాజరైన గ్రామస్తులకు, భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.

# జిల్లా కలెక్టర్‌పై అనుచిత వాఖ్యాలు చేసి వారిపై చర్యలు తీసుకోవాలి

**- బహుజన చైతన్య వేదిక నాయకులు డిమాండ్**

పెనుకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త



డిఎస్పీకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

శ్రీ సత్యసాయిజిల్లా కలెక్టర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన హిందూపురం మున్సిపల్ వైస్ చైర్మన్ జబీబుల్లా, మార్కెట్ చాంద్ బాషాపై చర్యలు తీసుకోవాలని బహుజన చైతన్య వేదిక నాయకులు వుక్రవారం పెనుకొండ డిఎస్‌పి హుస్సేన్‌పీరాకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో జిల్లా కలెక్టర్ల పట్ల గౌరవ మర్యాదలు ఉన్నాయని వాటిని వాటిని కాపాడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థ పట్ల ఉన్నదన్నారు. ఈ ఘటనను బహుజన చైతన్య వేదిక తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ప్రజలకు సేవ చేసే అధికారులకు ఎల్లప్పుడూ బహుజన చైతన్య వేదిక అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ సంఘటనలో దోషులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శివరామకృష్ణ, గౌరవ అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, బాబు, హనుమంతు, రామకృష్ణ, రామాంజినేయులు, నరసింహులు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# స్టోర్లపై విజిలెన్స్‌దాడులు

గుత్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



ఎండియు వాహనాన్ని విజిలెన్స్ అధికారులు తనిఖీ చేస్తున్న దృశ్యం

పట్టణంలో శుక్రవారం పలు స్టోర్లు, నిత్యావసరవస్తువులు సరఫరా చేసి ఎండియు వాహనాలపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తి, గుత్తిఆర్ఎస్ లోని 12, 15, 57 స్టోర్లపై దాడులు నిర్వహించి బియ్యం, చక్కెర, తదితర నిత్యావసరవస్తువులను పరిశీలించారు. అదేవిధంగా 12,14,15 ఎండియు వాహనాలను వారు పరిశీలించి ప్రజలకు అందచేస్తున్న సరుకుల తూకాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ శాఖ సిఐ వెంకటరమణ, ఎఓ సూర్యప్రకాష్, స్థానిక సిడిఎస్‌టి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జకినీమాత ఆలయంలో సామూహిక వ్రతం

గుత్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



ఆరేకటికలు సామూహిక వ్రతం చేస్తున్న దృశ్యం

దేశంలోనే అరేకటికలకు ఏకైక ఆలయమైన సునామజకినీమాత ఆలయలంలో శువ్రవారం అరేకటికలు సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 108 దంపతులతో వ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త సురేష్‌రావు, కమిటీ సభ్యులు సాయినాథ్, రవిబాబు, లక్ష్మీకాంత్, సునీల్‌మాధవ్, రామచంద్ర, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# 10న బలిజల కార్తీకవనభోజనం

గుత్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



బలిజ సంఘం నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి శివారులోని తాడిపత్రిరోడ్డులో వున్న స్పందన ఫంక్షన్‌హాల్ సమీపంలోని జెజె కాలనీలో ఆదివారం బలిజల కార్తీకవనభోజన మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం సొసైటీ గౌరవాధ్యక్షులు పగడాల వెంకటరమణ, అధ్యక్షులు మారాకుల వెంకటరమణ వెల్లడించారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్తీకమాసం పురస్కరించుకుని బలిజ కుటుంబాలతో పాటు వారి శ్రేయోభిలాషులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీకరం గోవిందరాజులు, రామాంజినేయులు, రామానాయుడు, మంజునాథ్‌రాయల్, ప్రసాద్, కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మప్పస్వామికి ప్రత్యేక పూజలు

గుత్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



తిమ్మప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని బసినేపల్లి గ్రామ శివారులో కొండగుట్టలపై వెలసిన గద్దెరాళ్ల తిమ్మప్పస్వామికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం ఉత్తన్న ఏకాదశిని పురస్కరించుకుని ఆలయ అర్చకులు సునీంద్రనాథ్‌శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీవిష్ణుసహస్రనామ పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మిపూజ వార్షికోత్సవం

**- కమ్యునిటీ భవనం ప్రారంభం**

అగళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త



లక్ష్మిపూజలో పాల్గొన్న భక్తులు

మండల కేంద్రమైన అగళి చాకలి వీధిలో వెలిసిన లక్ష్మిదేవస్థానం 14వ వార్షిక పూజలు ఘనంగా జరిగాయి. లక్ష్మిదేవి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాల తో అలంకరించారు. ఉదయం నుంచి, పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మహిళలు ప్రత్యేకంగా లక్ష్మిదేవికి హారతులు పట్టారు. గన్నేరు పువ్వులతో, చలువ పిండితో చేసిన హారతులను లక్ష్మిదేవాలయం చుట్టూ హారతులను తిప్పి పూజలను చేశారు. మహా మంగళహారతి సందర్భం కంటే ముందు లక్ష్మిదేవి పూజా వారసులు హారతులతో వెళ్లి గంగపూజను నిర్వహించారు. గంగ పూజ అనంతరం మహామంగళ హారతి, పంచామృతాభిషకాన్ని నిర్వహించారు. ఈ లక్ష్మిదేవి పూజ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. అదే విధంగా లక్ష్మిదేవి దేవస్థానం పక్కలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడానికి నూతనంగా నిర్మించిన కమ్యునిటీ భవనం ప్రారంభం కూడా జరిగింది. మహా మంగళహారతి అనంతరం వచ్చిన అతిథులకు, భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

# గ్రామ పంచాయితీలకు సర్పంచులే మూల స్తంభాలు

**- మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**

మడకశిర టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



సమావేశానికి హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

వైసీపీ ప్రభుత్వం నిర్వహించి నటువంటి సామాజిక సాధికార బస్సు యాత్ర కాదు ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల దగాయాత్ర, ఈ బస్సు యాత్ర అని వైసీపీ ప్రభుత్వంపై మండి పడ్డారు. ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి.రాజేంద్రప్రసాద్; సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి ముత్యాలరావుల ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో మడకశిర నియోజ కవర్గం సర్పంచుల సంఘము ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఉమ్మడి పంచాయితీ రాజ్ సర్పంచుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ యాదవ్ కళ్యాణ్ మండపంలో సర్పంచులు డిమాండ్ల పరిష్కారించాలని వారికి మద్దతు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పంచాయితీ రాజ్ మెమరీ ఇస్మాయిల్, భూషణ్‌లు మాట్లాడుతూ.. ఈ రాష్ట్ర ప్రభుత్వం, గ్రామ పంచాయితీలకు ఇవ్వవలసిన నిధులు ఇవ్వకుండా పంచాయితీ సర్పంచులను ఉత్సవ విగ్రహాల మార్చివేసింది అని, అంతేకాకుండా పంచాయితీ రాజ్ వ్యవస్థకు సమాంతరంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి గ్రామ పంచాయితీ వ్యవస్థను నిర్వీర్యం చేసింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వికాస్ పత్రాలు పంపిణీ చేసి త్వరలో జరగబోవు పంచాయితీరాజ్ ఛాంబర్ జోనల్ మీటింగ్ కడప జిల్లా జరుగుతుంది అని ఈ కార్యక్రమానికి ప్రతిపక్ష పార్టీలు అన్నీ హాజరవుతున్నారన్నారు. నియోజకవర్గం నుంచి సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జడ్పిటిసి లందరూ ఈ సమావేశానికి రావలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, జడ్పిటిసి ఉమేష్, రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యదర్శి గురుమూర్తి, మండల కన్వీనర్లు మద్దనకుంటప్ప, కుమారస్వామి, మనోహర్, లక్ష్మినారాయణ, దాసిరెడ్డి, గణేష్ మాజీ కన్వీనర్ శివ, రుద్రప్ప, మాజీ జడ్పిటిసి నరసింహారెడ్డి, సర్పంచులు నాగరాజు, నరేంద్ర, నరసింహమూర్తి, నారాయణప్ప, చంద్రప్ప, జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షుడు రామాంజినేయులు, జిల్లా అధ్యక్షులు మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, వీరసేవ సంఘం అధ్యక్షులు దుర్గేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, మాజీ ఎంపిపిలు కృష్ణమూర్తి, రామిరెడ్డి, నరసింహప్ప, మడకశిర నియోజకవర్గ మాజీ జడ్పిటిసిలు సర్పంచులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిపిలు మాజీ ఎంపిటిసిలు తదితరులు కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు మాజీ కోఆప్షన్ మెంబర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, బెగర్లపల్లి రవి, చంద్ర, పోము తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం అందజేత

విడపనకల్లు, డిసెంబర్ 8 ప్రభాతవార్త




బీమా సాయం అందచేస్తున్న దృశ్యం

మండలంలోని గడేకల్లు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వన్నూరప్ప (38) కుటుంబానికి వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం కింద సర్పంచు సుశీల 10 వేల రూపాయలను అందచేశారు. మిగిలిన మొత్తం త్వరలోనే వారి కుటుంబ సభ్యులు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ షెక్షావలి, ఉమాశంకర్, ఎంపిటిసి ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐగా ఖాజాహుస్సేన్ బాధ్యతల స్వీకరణ

విడపనకల్లు, డిసెంబర్ 8 ప్రభాతవార్త



బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఖాజాహుస్సేన్

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో నూతన ఎస్ఐగా ఖాజాహుస్సేన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, జూదం, మద్యం, తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన తిప్పయ్యనాయక్ పాల్తూరు పోలీసుస్టేషన్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో నూతన ఎస్ఐగా ఖాజాహుస్సేన్ అనంతపురం జిల్లా కేంద్రం నుండి బదిలీపై విడపనకల్లుకు వచ్చారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# నోటీసుల జారీ, సంజాయిషీలపై సందేహాలను నివృత్తి చేయండి

**-రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో విన్నవించిన టీడీపీ**

**-నిబంధనల మేరకే నిర్ణయాలుంటాయన్న ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి**

ఉరవకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త



తహాశీల్దార్ కార్యాలయంలో జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం



వివరాలు వెల్లడిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ రఘురామకృష్ణంరాజు తెలిపిన అభ్యంతరాలకు ఓటర్లకు జారీ చేస్తున్న నోటీసులు, వారి నుండి తీసుకొంటున్న సంజాయిషీల విషయంలో సందేహాలను నివృత్తి చేయాలని టీడీపీ ప్రతినిధులు బి.తిప్పయ్య, బి.మల్లికార్జున తదితరులు కోరారు. పట్టణంలోని స్థానిక మండల తహాశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాన్నం గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన రాజకీయ పార్టీ ప్రతినిధుల నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ ప్రతినిధులు పలు సందేహాలపై ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. నోటీసుల జారీ విషయంలో స్పష్టత లేదని మండలాల్లో బూతుల వారిగా ఎంతమందికి నోటీసులు ఇచ్చారో తెలుపాలన్నారు. ఈ రోజు వరకు జాబితాల ప్రకారం నోటీసులు అందనివారు సగానికిపైగా ఉన్నారని వారి విషయంలో ఏవిధమైన కార్యచరణ పాటిస్తారో చెప్పాలన్నారు. ఏఈఆర్ఓలు తెలిపిన జాబితాల్లో పేర్లు ఉన్నాయిగాని గ్రామంలో వారికి నోటీసులు అందలేదని వీరి విషయంలో ఓటరు తగిన ఆధారాలు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారని వారి నుండి తగిన సంజాయిషీ తీసుకోవాలని ఏఈఆర్ఓలకు స్పష్టత ఇవ్వాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఇతర ప్రాంతాల్లో ఓటు లేదని ఇక్కడే ఈ నియోజకవర్గంలోని గ్రామాల్లోనే స్థిర నివాసం ఏర్పరుచుకోవాలన్న ఉద్దేశంతో ఉన్నానని తెలియపరిచిన ఓటరు విషయంలో ఏవిధమైన నిర్ణయాని తీసుకుంటారో చెప్పాలన్నారు. కొంతమంది తహాశీల్దార్లు ఆధార్‌కార్డు ఇక్కడే ఉంటే మాత్రమే ఇస్తాం అంటున్నారని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆధార్ ప్రామాణికం కాదన్న విషయాన్ని పరిగణిలోకి తీసుకొని ఆధార్ ఎక్కడున్నా తమకు ఇతర ప్రాంతాల్లో ఓటు లేదని ఇక్కడే తమ ఓటును కొనసాగించాలని కోరిన ఓటర్ల విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో చెప్పాలన్నారు. ఓటర్లకు సంబంధించిన గ్రామస్థాయిలో విచారణ చేపట్టే సమయంలో సంబంధిత రాజకీయ పార్టీల బీఎల్ఏల సమక్షంలో జరుపాలని కలెక్టర్ సూచించారని ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరారు. దీంతో స్పందించిన ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నిబంధనల మేరకు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని ఇందులో ఎలాంటి అపోహాలకు గురి కావద్దని సూచించారు. ఈ సమావేశంలో ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, కూడేరు, బెలుగుప్ప తహాశీల్దార్లు శ్రీధరమూర్తి, ఈరమ్మ, అనీల్‌కుమార్, శేషారెడ్డి, ఓబులేసు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహాశీల్దార్ మునీంద్ర, సీనియర్ సహాయకులు సాయిక్రిష్ణవంశీ, వైసీపీ ప్రతినిధులు యం.బసవరాజు, మూలగిరిపల్లి ఓబన్న, ఈడిగ ప్రసాద్, టీడీపీ నాయకులు ఎన్.విజయభాస్కర్, మోపిడి గోవిందు , బీజేపీ ప్రతినిధి యం.హరి ప్రసాద్‌చౌదరి, జనసేన ప్రతినిధి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సాయినగర్‌లో 33 అడుగుల రోడ్డు స్థలం విక్రయం..!

**-కేటాయించిన 2 సెంట్ల స్థలంలో ఆపద్బాంధవ ట్రస్టు నిర్మాణాలు చేపట్టడంతో వెలుగులోకి -ఎల్‌పీ నంబర్ 13/94లో పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలం ఎంతుందో కూడా స్పష్టత కరువు**

ఉరవకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త



ప్రైవేటు కొన్నట్లు చెబుతున్న 33 అడుగుల రోడ్డు



అర్ధాంతరంగా ఆగిపోయిన ఆపద్బాంధవ ట్రస్టు భవన నిర్మాణం

పట్టణంలోని షిరిడి సాయి నగర్‌లోగల సర్వే నంబర్ 566లోని ఎల్‌పీ నంబర్ 13/94 పరిధిలోగల 33 అడుగుల (దాదాపు 5 సెంట్లు) పంచాయతీకు చెందిన రోడ్డు స్థలాన్ని కొందరు విక్రయించుకొని సొమ్ము చేసుకున్నట్లు వెలుగులోకి రాగా ఆ విషయం నేడు వివాదాస్పదంగా మారుతోంది. సదరు లేఅవుట్‌లో పంచాయతీకు 14 సెంట్ల వరకు పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలం ఉండగా అందులో మేజర్ గ్రామ పంచాయతీ ఇదివరకే 3 సెంట్ల స్థలాన్ని భవన నిర్మాణ కార్మికులకు కేటాయించగా అందులో వారు ఒక భవనాన్ని నిర్మించుకున్నారు. తాజాగా మరో 3 సెంట్ల స్థలాన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆపద్బాంధవ ట్రస్టుకు కేటాయించగా అందులో ట్రస్టు నిర్వాహకులు గత వారం రోజులుగా భవన నిర్మాణ పనులు మొదలు పెట్టారు. దీంతో 33 అడుగుల రోడ్డు స్థలం విక్రయించినట్లు వెలుగులోకి వచ్చింది. ఆపద్బాంధవ ట్రస్టు నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని అడ్డుకున్న పట్టణానికి చెందిన ఒక వ్యక్తి తూర్పు వైపున మీరు గుమ్మం పెట్టుకోవడానికి వీలులేదని ఈ స్థలాన్ని తాను కొన్నానని చెప్పడంతో ఆపద్బాంధవ ట్రస్టు బాధ్యులు కంగుతినాల్సి వచ్చింది. లేఅవుట్‌లో తూర్పున 33 అడుగుల పంచాయతీ రోడ్డు ఉందని స్పష్టంగా ఉందని సదరు వ్యక్తికి వారు తేల్చి చెప్పారు. అయితే సదరు వ్యక్తి మాత్రం తాను ఈ లేఅవుట్ వేసినపుడే 6 సంవత్సరాల క్రితమే భూమి యజమానుల నుండి ఈస్థలాన్ని కొన్నానని చెబుతుండటం విశేషం. సదరు లేఅవుట్ వేసిన వారిలో ఒకరు ప్రస్తుతం ప్రజాప్రతినిధి కావడంతో రోడ్డు స్థలం విక్రయం నేడు హాట్ టాపిక్‌గా మారింది. సదరు లేఅవుట్‌లో ప్రస్తుతం సెంటు స్థలం దాదాపు 10 లక్షల రూపాయల వరకు ధర పలుకుతుండటం విశేషం.

**విచారించి చర్యలు తీసుకుంటాం :** పంచాయతీకు చెందిన 33 అడుగుల రోడ్డు స్థలం విక్రయించిన విషయం ఇప్పటివరకు తన దృష్టికి రాలేదని అయితే ఈ విషయమై విచారించి తగిన చర్యలు తీసుకుంటామని మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ 'ప్రభాతవార్త'కు వివరణ ఇచ్చారు. సదరులేఅవుట్‌కు సంబంధించిన రికార్డులు ప్రస్తుతం కార్యాలయంలో అందుబాటులో లేవని లేఅవుట్ ప్లానును పరిశీలించిన తరువాతే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పంచాయతీ రోడ్డుస్థలాన్ని విక్రయించినట్లు రుజువైతే చట్టపరంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీ

కంబదూరు,డిసెంబర్ 8,ప్రభాతవార్త:



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి పోటీ చేయాలని ఆహ్వానించడానికోసం శుక్రవారం చలో నీలకంఠాపురం కార్యక్రమానికి కళ్యాణదుర్గం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీ కార్యక్రమానికి పిలునునివ్వడంతో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తరలి వచ్చారు. కంబదూరు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి భూపాల్‌రెడ్డి,మండల కన్వీనర్ ఈరన్న,దామోదర్, హనుమంతరాయుడు, మధు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

05ATP27_05ATP27.qxd 08-12-2023 PM 11:32 Page 1



## బిటిపి గోవిందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు....

రాయదుర్గం, డిసెంబర్ 08 ప్రభాతవార్త:


విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు మల్లి...

వైసీపీ నాయకుడు బిటిపి గోవిందు నోరు, ఒళ్లు అదుపులో పెట్టుకోని మాట్లాడాలని జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మల్లి హితువు పలికారు. శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నిర్వహించిన ర్యాలీకి వచ్చిన అపూర్వ స్పందనను జీర్ణించుకోలేక వైసిపి నాయకులు ఇష్టం వచ్చినట్లు వాగుతున్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన వేలాది మంది దళిత సోదరులను చూసి కడుపు మంటతో మానాయకుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్.రాజులపై విమర్శలు చేయడం తగదన్నారు. వైసిపి నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రకు రాని స్పందన దళిత శంఖారావానికి వచ్చినందున ఎమ్మెల్యే కాపు కడుపు మంట తట్టుకోలేకపోతున్నాడన్నారు. వైసిపి బస్సు యాత్రలో జనం లేక అదికాస్త తుస్‌యాత్రగా మారిందని ఎద్దేవ చేశారు. వైసిపి కార్యకర్తలకు కర్ణాటక మద్యాన్ని ఎరగా వేసినంత మాత్రమే బస్సు యాత్రలో కార్యకర్తలు ఉన్నారన్నారు. అక్రమంగా ఇసుక, కర్ణాటక మద్యంలో ఎమ్మెల్యే కాపు విచ్చలవిగిగా సంపాదించిన అక్రమ సంపాదనతో రూ.500రూపాయలు కార్యకర్తలకు పంచినా కూడా జనంలేక బస్సు యాత్ర వెలవెలబోయిందన్నారు. వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్ర అచ్చం జబర్ధస్త్ షోలాగా సాగిందని దుయ్యబట్టారు. నాలుగున్నరేళ్ల వైసిపి ప్రభుత్వం దళితులకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. వైసిపి పాలనలో నలిగిపోతున్న దళితుల్లో చైతన్యం నింపడానికి దళిత శంఖారావంతో ర్యాలీ నిర్వహిస్తే ఎమ్మెల్యే కాపునకు ఎందుకింత ఫ్రస్టేషన్ అని ప్రశ్నించారు. వైసిపి నాయకులకు, ప్రజా ప్రతినిధులకు చేతనైతే ఇలాంటి ర్యాలీలు మీరు చేసుకోవాలని హితువు పలికారు. మా నాయకుడు కాలవ శ్రీనివాసులు పై రోజు రోజు ప్రజల్లో వస్తున్న ప్రజాధారణను తట్టుకోలేక వైసిపి కార్యకర్తలతో ప్రెస్‌మీట్‌లు పెట్టిస్తావా కబర్ధార్ అని కాపును హెచ్చరించారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో దళిత సోదరులు అంతా ఏకమై ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని ఇంటికి సాగనంపుతామని హెచ్చరించారు. కాలవ శ్రీనివాసులను అఖండ మెజార్టితో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి అనంద్, చిన్నకృష్ణ, ఆటో మల్లేష్, జిల్లా అధికార ప్రతినిధి బిటిపి అంజి, ఐటిడిపి రవిచంద్ర, బిటిపి మంజునాథ, రమేష్, నాగరాజు, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ సరుకుల కోసం ఎండీయూ వాహనం అడ్డుకొని ఆందోళన

**- రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామన్న సీఎస్‌డీటీ, వీఆర్ఓ**

ఉరవకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త


నెహ్రూ నగర్‌లో ఎండీయూ వాహనంవద్ద ఆందోళన చేస్తున్న రేషన్‌కార్డు లబ్దిదారులు

రేషన్ సరుకుల కోసం పట్టణంలోని నెహ్రూ కాలనీలో రేషన్‌కార్డు లబ్దిదారులు ఎండీయూ వాహనాన్ని అడ్డుకొని శుక్రవారం మధ్యాన్నం ఆందోళనకు దిగారు. రేషన్ సరుకుల కోసం తాము ప్రతినెలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని 18, 19 ఎఫ్‌పీ షాపుల పరిధిలోని రేషన్‌కార్డు లబ్దిదారులు వాపోయారు. తాము ఇదివరకు 20 ఎఫ్‌పీ షాపు ద్వారా నిత్యవసరాలు తీసుకునేవారమని ఇప్పుడు మీకు ఇక్కడ రేషన్ ఇవ్వడం కుదరదని చెబుతున్నారని వీఆర్ఓ పెన్నోబిలేసు ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు రేషన్ సరుకులు పంపిణీ చేసేంతవరకు ఇక్కడి నుండి కదిలేది లేదని భీష్మించారు. దీంతో సీఎస్‌డీటీ కంబక్క ఆందోళన చేస్తున్న లబ్దిదారులతో ఫోన్‌లో మాట్లాడినా వారు ససేమిరా అన్నారు. చివరికి వీఆర్ఓ వారిని సర్దిచెప్పారు. ఈ సందర్భంగా సీఎస్‌డీటీ కంబక్క, వీఆర్ఓ పెన్నోబిలేసు మాట్లాడుతూ 18, 19 షాపులకు చెందిన రేషన్ కార్డు లబ్దిదారులు పోర్టబులిటీ సౌకర్యం ఉన్న కారణంగా 20వ నంబర్ ఎఫ్‌పీ షాపుల్లో సరుకులు తీసుకొంటూ వస్తున్నారని ఈనెల నుండి రేషన్ కార్డుల మ్యాపింగ్ జరుగడంవల్ల ఏ షాపు పరిధిలోని లబ్దిదారులు ఆ షాపులోనే సరుకులు తీసుకోవాల్సి ఉండటంతో ఆ షాపులో నిత్యవసరాలు పంపిణీ చేయడం సాధ్యం కావడంలేదన్నారు. 18, 19 ఎఫ్‌పీ షాపుల డీలర్లతో మాట్లాడటం జరిగిందని సోమవారంలోగా లబ్దిదారులందరికీ రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

## రేణిమాకులపల్లి, నింబగల్లు గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**- కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించిన వివిధ శాఖల అధికారులు**

ఉరవకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త



గ్రామసభలో మాట్లాడుతున్న ఈఓఆర్డీ పి.చంద్రమౌళి

మండల పరిధి లోని రేణుమాకుల పల్లి, నింబగల్లు గ్రామాల్లో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని గ్రామసభలు నిర్వహించి ప్రజలకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు తద్వారా చేకూరుతున్న ప్రయోజనాలను వివరించారు. కేంద్ర పథకాల ద్వారా లబ్దిపొందని వారి వివరాలను నమోదు చేసుకొని వారిలో అర్హులకు పథకాలు వర్తించేలా చర్యలు చేపట్టారు. వికసిత్ భారత్ వాహనంలోని ఎల్ఈడీ మానిటర్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను ప్రదర్శించగా ఆకట్టుకున్నాయి. ఆయా గ్రామాల్లో గర్భవతులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ చంద్రమౌళి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమీదా, వైకేపీ ఏపీఎం శివయ్య, ఉపాధిహామీ ఏపీఓ విమల, మండల విద్యాధికారి-2, రమాదేవి, వ్యవసాయాధికారి శుభకర్, సీఎస్‌డీటీ కంబక్క, కెనరా బ్యాంకు ఎన్.భ్రమరాంబిక, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి రూపంలో దర్శనమిచ్చిన దుర్గాభవాని అమ్మవారు

**- దివ్యమంగళ రూపాన్ని దర్శించుకొని మంత్రముగ్ధులైన భక్తులు**

ఉరవకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త


అయ్యప్పస్వామి అలంకరణలో దర్శనమిస్తున్న దుర్గాభవాని అమ్మవారు

దుర్గాభవాని అమ్మవారు స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం కార్తీక శుద్ధ ఏకాదశి శుక్రవారం అయ్యప్పస్వామి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ అమ్మవారిని అయ్యప్ప స్వామి రూపంలో అలంకరించగా అయ్యప్ప మాలదారులు పెద్దసంఖ్యలో స్వామివారి రూపంలోవున్న అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకొని మంత్రముగ్ధులై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తుల శరణుఘోషలు మిన్నంటాయి. ఆలయ కమిటీ భక్తులకు తీర్థప్రసాదాలను పంచి పెట్టారు.

## నష్టపోయిన ప్రతి రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పరిహారం అందించాలి

**- తహశీల్దార్ జి.శ్రీధరమూర్తికి విన్నవించిన సీపీఎం నాయకులు**

ఉరవకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త


తహశీల్దార్ జి.శ్రీధరమూర్తికు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా పంట నష్టపరిహారాన్ని అందించాలని సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు ఎ.రంగారెడ్డి, రైతు సంఘం నాయకులు జి.జ్ఞానమూర్తి, బి.మురళి తదితరులు కోరారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వారు తహశీల్దార్ జి.శ్రీధరమూర్తికు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో తీవ్రమైన కరవు పరిస్థితులు ఏర్పడ్డాయని ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షాలు కురవకపోవడంతో వేరుశెనగ, కంది, పత్తి, జొన్న, మొక్కజొన్న తదితర పంటలను రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. జిల్లాలోని 31 మండలాలకుగాను ప్రభుత్వం 28 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించి పంటనష్ట అంచనాల కోసం జీవో నంబర్ 5ను విడుదల చేసిందన్నారు. ఇందులోని నిబంధనలు రైతులకు ఉపశమనం కలిగించే విధంగా లేకపోగా తీవ్ర నష్టం చేసే విధంగా ఉన్నాయన్నారు. పంటనష్ట సాగుచేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు గరిష్టంగా 50వేల రూపాయలను 10 ఎకరాల వరకు ఇవ్వాలని, వర్షాభావంవల్ల విత్తనం కూడా వేయలేని రైతులకు ఎకరాకు 30వేల రూపాయలు పరిహారం ఇవ్వాలన్నారు. వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు పంటనష్ట పరిహారం చెల్లించాలని, వలసలను నివారించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పని, రోజుకు 600 రూపాయలు వేతనం అందించాలన్నారు. రైతుల బ్యాంకు అప్పులు మాఫీ చేయాలని, రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక కుటుంబాల విద్యార్థుల అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలని, రెవిన్యూ గ్రామాల్లో పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు, కౌలు రైతులకు 10 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**- కంటి పొర ఆపరేషన్ల కోసం 40 మంది ఎంపిక**

**- రోగులకు అన్నదానం నిర్వహించిన జన్ సంకల్ప్ ఫౌండేషన్**

ఉరవకొండ, డిసెంబర్ 8 ప్రభాతవార్త


రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో జన్ సంకల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. ఉరవకొండ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వివిధ కంటి సమస్యలతో దాదాపు 100 మంది వరకు రోగులు తరలిరాగా వారికి ఆప్తమాలజీ సిబ్బంది రాజశేఖర్, లక్ష్మన్ పరీక్షలు నిర్వహించగా వైద్యులు డాక్టర్ పావని, డాక్టర్ సాహితి, సూపర్‌వైజర్ శేఖర్, ఆరోగ్య కార్యకర్త వెంకటేష్ బృందం ఇతర వైద్య పరీక్షలు నిర్వహించింది. 40 మంది రోగులను కంటిలో శుక్లం ఆపరేషన్ కోసం ఎంపిక చేశారు. వారిని కడప జిల్లాలోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించడం జరుగుతుందని పుష్పగిరి ఆసుపత్రి క్యాంపు కో ఆర్డినేటర్ లక్ష్మన్, ఫౌండేషన్ కో ఆర్డినేటర్ మధు తెలిపారు. మధ్యాన్నం రోగులు, వారి సహాయకులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంకంపల్లి సర్పంచ్ రుద్రానంద, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, యువజన విభాగం ఉపాధ్యక్షులు అశోక్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగ దారులు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

తాడిమర్రి, డిసెంబర్ 8 ప్రభాతవార్త


గోడపత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

వస్తువు కొనేటప్పుడు వినియోగ దారుడు చట్టంపై అవగాహన కలిగి వస్తువు కొనుగోలు చేసి నాణ్యతలతో తేడా ఉంటే ధరలు అధికంగా ఉండి కొనుగోలు చేసి నష్టపోతే వినియోగ దారుల ఫోరాన్ని ఆశ్రయించ వచ్చని సంఘం అధ్యక్షులు నీరుగంటి వెంకటేష్ అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వినియోగ దారుల చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అలాగే కల్తీ సరుకులపైన అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. వస్తువు కొన్నప్పుడు దానికి సంబంధించిన బిల్లును కూడా దుకాణా దారుడి ను ంచి తీసుకోవాల్సి ఉంటుందని తె లిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. 2019 వినియోగదారుల చట్టం భద్రత హక్కు సమాజ హక్కు తదితర వాటిపై వివరించారు. 1986 వినియోగ దారుల రక్షణ చట్టం గురించి కూడా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు నాగరాజు, శ్రీరామ్, ఆనందకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోడపత్రికలను విడుదల చేశారు.

## అమరాపురంలో బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై అవగాహన

అమరాపురం,డిసెంబర్ 8,ప్రభాతవార్త:


టిడిపి గ్యారంటీ కార్డులను అందజేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు కోట వీధి యందు బాబు సూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ తెలుగదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి అదేశాల మేరకు శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమంపై ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా కుటుంబానికి గ్యారంటీ కార్డులను నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భవిష్యత్తు కావాలంటే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే మరల చంద్రబాబు నాయకత్వం రావాలని దీనికి ప్రజలు సంపూర్ణంగా మద్దతు పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ఎం.నాగరాజు, జీసీ సెల్ అధ్యక్షులు ధనుంజయ, టిఎన్‌ఎస్ యుసి అధ్యక్షులు యంజారప్ప, క్లస్టర్ ఇంచార్జ్ రవికుమార్, యూనిటీ ఇంచార్జ్ లింగరాజు, బూత్ కన్వీనర్లు సందీప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 50 బస్తాల బియ్యం స్వాధీనం

తాడిమర్రి, డిసెంబర్ 8 ప్రభాతవార్త


స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని చూపుతున్న పోలీసులు

మండలంలోని ఏకపాదం పల్లి పల్లి గ్రామ సమీపంలో తరలిపోతున్న 50 బస్తాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు. బొలేరో వాహనంలో అనీల్‌కుమార్, నాగసంతోష్, షేక్ రియాజ్ ముగ్గురు బొలెరో వాహనంలో 50 బస్తాల బియ్యాన్ని తీసుకెళ్తుండగా అందిన సమాచారం మేరకు కాపు కాసి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఒక్కో బ్యాగులో 50 కెజిలచొప్పున 50 సంచుల బియ్యం మొత్తం 2500 కెజిలు స్వాధీనం చేసుకుని విచారణ జరుపుతున్నామన్నారు. ఈ దాడుల్లో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

బెలుగుప్ప, డిసెంబర్ 8 ప్రభాతవార్త


తహశీల్దారు వద్ద మాట్లాడుతున్న వికలాంగుల దృశ్యం

మండల కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం మండల సూర్యోదయ వికలాంగులసంఘం అధ్యక్షులు మారెప్ప ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం నుంచి ర్యాలీగా వచ్చి తహశీల్దారు కార్యాలయం సెంటర్ వద్ద వికలాంగులు దినోత్సవాన్ని నిర్వహించారు. వికలాంగులు, సకలాంగులు ఒక్కటేనని, వికలాంగుల మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఆపాలని, వికలాంగులకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మల్లారెడ్డి మాట్లాడుతూ.. వికలాంగులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ముందుకు సాగాలని, మీరు తలుచుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. అందులో భాగంగా ఈ సమావేశంకు ఆర్డిటి సిబ్బంది హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్ నుంచి రామాంజినేయులు, ధన లక్ష్మిలు మాట్లాడుతూ.. వికలాంగులు రాబోయే రోజుల్లో చట్ట సభల్లో అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం అధికారులతో మాట్లాడాలని, 2016లో వికలాంగుల చట్టంను ప్రస్తుతం అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, పార్వతి, యల్లమ్మ, రాజేష్, అనీల్, సోమేష్‌కుమార్, జలందర్, మాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహాలక్ష్మి, చాముండేశ్వరి, భూతప్పల జలది కార్తీక దీపోత్సవం

అమరాపురం,డిసెంబర్ 8,ప్రభాతవార్త:


దేవతా మూర్తులకు విశేష పూజలు దృశ్యం

మండల పరిధి లోని బసవనపల్లి గ్రామం నందు వెలసిన మహాలక్ష్మి దేవాలయం నందు మహాలక్ష్మి దేవతకు జలది పూజ, కుంబాభి షేకమును శుక్రవారం భక్తాదులు వైభవంగా నిర్వహించారు. అదేవిదంగా మహాలక్ష్మి దేవతతో పాటు మద్దెవు గ్రామానికి చెందిన స్వారమ్మ, భూతప్ప స్వామి దేవతలకు కూడా జలది ఉత్సవాలతోపాటు మహామంగళహారతి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవత ఉత్సవ మూర్తులకు అర్చకులు పూలతో అలంకరణ చేసి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ యజమానులు రండధామప్ప, రంగస్వామి, దేవాలయ కమిటీ అధ్యక్షులు రంగారెడ్డి, ఉపాధ్యక్షులు మల్లికార్జున గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, నారాయణప్పల సమక్షంలో దేవత ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలకు చెందిన దేవాలయానికి సంబంధించాన అన్నదమ్ములు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అత్యధిక సంఖ్యలో విచ్చేసి దూవతా ఉత్సవాల్లో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్య్కమాన్ని దేవాలయ నిర్వహకులచే ఏర్పాటు చేశారు.

## వినియోగదాల చట్టాలపై అవగాహన అవసరం

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 08, ప్రభాతవార్త ప్రతినిధి:


వినియోగదారుల హక్కులు, బాధ్యతల పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

వినియోగదారుల చట్టాలపై విద్యార్థులు ఎంతో అవగాహనకలిగి ఉండాలని కదిరి ఆర్‌డిఓ సన్ని వంశీకృష్ణ తెలియజేశారు. శుక్రవారం కదిరి మండలంలోని బ్లూమూన్‌కళాశాల నందు సత్యసాయి కన్జ్యూమర్స్ అవేర్నెస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వినియోగదారులు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులందరూ చట్టాలపై అవగాహనకలిగి ఉండాలని, సమాజంలో వినియోగదారులు మోసపోకుండా చైతన్యపరచవలసిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు అనైన్డ్ కొనుగోలు వస్తువులపై అప్రమత్తంగా ఉండాలని, మోసం జరిగినట్లు అయితే అన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. అనంరతం వినియోగదారులు హక్కులు బాధ్యతల పోస్టర్లను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య సురేష్‌కుమార్, జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్ర, బ్లూమూన్ కళాశాల ఛైర్మన్ శివశంకర్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఐపీఎల్ ఫ్యాక్టరీ యాజమాన్యంచే పంటల నష్టపరిహారం చెల్లించాలంటూ ప్రతిఘటన


జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు వినతి పత్రం అందజేస్తున్న రంజిత్‌పుర గ్రామాల ప్రజలు

బళ్లారి, డిసెంబర్08, ప్రభాతవార్త;

జిల్లాలోని సందూరు తాలూకా రంజిత్‌పుర గ్రామంతోపాటు ఇతర గ్రామాల ప్రజలు తమ భూముల్లో పండించిన పంటలు ఫ్యాక్టరీ కోసం భూస్వాధీనం చేసుకున్నట్లు తెలిపి పంటలను నాశనం చేసిన ఆర్ఐపీఎల్ కంపెనీ వారిచే పంటల నష్టపరిహారం చెల్లించాలంటూ వందలాది మంది రైతులు జిల్లాధికారి కార్యాలయంలో ప్రదర్శన చేపట్టారు. రంజిత్‌పుర గ్రామంలోని సర్వేనంబర్ 65/పీ16 విస్తీర్ణ-1.35 ఎకరాల్లో బోరుబావి ఉన్నదని, సర్వేనంబర్ 65/పీ1లో 1.25 ఎకరాల భూమి ఉన్నదని, అలాగే 60/పీ-6 విస్తీర్ణంలో 4 ఎకరాల భూమిని రైతులు కొన్ని దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నారని, సదరు భూముల్లో ఉల్లి, మునగ, శీతాఫలాలు, కొబ్బరి చెట్లు, మొక్కజొన్న పంటలు పండించినట్లు, అయితే ఆర్ఐపీఎల్ కంపెనీ వారు ఈనెల 1వ తేదీన రాత్రికి రాత్రి జేసీబీలతో తమ భూముల్లోకి చొరబడి పంటలను నేలమట్టం చేశారని, తమకు తెలియకుండా తమ భూములను భూస్వాధీనం చేసిన చర్యపై తాము కోర్టులో కేసు దాఖలు చేసినట్లు వారు తెలిపారు. విచారణ దశలో తమ కేసు ఉండగా, సదరు కంపెనీ వారు తమ భూముల్లో సాగుచేసిన పంటలను నాశనం చేశారని, దీనిపై విచారణ జరిపి న్యాయం కల్పించాలని జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు అందజేసిన వినతి పత్రంలో వారు డిమాండ్ చేశారు. తమ పంటలకు సంబంధించిన నష్టాన్ని పరిహారంగా అందజేయాలని, రైతులైన హెచ్.కాళప్ప, జి.పరమేశ్వరప్పలు విజ్ఞప్తి చేశారు.

## తెదేపాలో వాల్మీకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

**- వైఎస్ఆర్‌సిపి ఎత్తుగడలకు చెక్ పెట్టాలి**

**-శ్రీసత్యసాయిజిల్లా తెదేపా వాల్మీకుల డిమాండ్**

పుట్టపర్తి, డిసెంబర్ 08, ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా వాల్మీకి నాయకులు


సంఘటిత్వాన్ని ప్రకటిస్తున్న తెదేపా వాల్మీకి బోయలు

గత నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి అండదండగా ఉంటూ ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగపడుతున్నారని, ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీలో వాల్మీకి బోయలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి వారి అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని శ్రీసత్యసాయి జిల్లా తెదేపా వాల్మీకి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పుట్టపర్తిలో శిల్పారామం నందు తెలుగుదేశం పార్టీ వాల్మీకి జిల్లా సాధికారత కమిటీ ఛైర్మన్ బోయ రామాంజినేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, హిందూపురం పార్లమెంట్ పరిధిలో దాదాపు 2,38,000 మంది వాల్మీకి బోయ ఓటర్లు ఉన్నట్లు తెలియజేశారు. ఈ పార్లమెంట్ పరిధిలో ఎంపి, ఎమ్మెల్యే స్థానాల యందు అభ్యర్థుల గెలుపోటములను వాల్మీకి బోయలు ప్రభావితం చేస్తారన్నారు. అయితే ఇప్పటి వరకు ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్థానాలకు తెలుగుదేశం పార్టీ తరఫున ఎలాంటి అవకాశాలు కల్పించకపోవడం విచారకరమన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఈ పార్లమెంట్ పరిధిలో వాల్మీకి బోయకు మూడు సార్లు ఎమ్మెల్యే స్థానానికి, 4 సార్లు ఎంపి స్థానానికి అవకాశం కల్పించిందని, ప్రస్తుతం అధికార వైఎస్ఆర్‌సిపి పార్టీ కూడా బోయలను ఆకర్షించేందుకు ఎమ్మెల్సీ, రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్, పుడా ఛైర్మన్, పుట్టపర్తి, హిందూపురం మున్సిపాలిటీ ఛైర్మన్‌లుగా అవకాశం కల్పించినట్లు తెలియజేశారు. వీటికి తోడుగా జిఆల్లఓ 8 మంది జడ్పిటిసిలు, 13 మంది ఎంపిపిలుగాను, అత్యధిక సంఖ్యలోకొన్ని లర్లుగాను, సర్పంచ్‌లుగాను అవకాశం కల్పించడం జరిగిందని తద్వారా బోయ సామాజికవర్గం ఓటు బ్యాంకు ఆకర్షించేలా ప్రయత్నాలు సాగిస్తున్నారన్నారు. అయితే తెలుగుదేశంపార్టీలో పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ శ్రేయస్సే పరమావధిగా భావిస్తున్న వాల్మీకులకు తెలుగుదేశం పార్టీలో ఎలాంటి ప్రాధాన్యత లభించడం లేదని నిరాశ నిస్పృహల్లో క్షోభిల్లుతున్నారని, వాల్మీకి బోయల జనఘోషతో పార్టీకి ప్రమాదం పొంచి ఉందన్నారు. అధికార పార్టీ ఎత్తుగడలకు చెక్ పెట్టే విధంగా పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గత దశాబ్ధకాలంలో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకుంటూ పార్టీ శ్రేయస్సే పరమావధిగా భావిస్తున్న వాల్మీకి బోయలను అధిష్టానం గుర్తించి ఒక ఎంపి, ఎమ్మెల్యే స్థానాన్ని కేటాయించి ఆదరించాలన్నారు. లేకుంటే పార్టీకి గడ్డు పరిస్థితులు తప్పవని, ఈ విషయాన్ని గమనించి వాల్మీకి బోయల రాజకీయ అభ్యున్నతికి చేయూత అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బండ్లపల్లి రాజు, కప్పలబండ సర్పంచ్ పెద్దన్న, కొడపగానిపల్లి శివ, లాయర్ కృష్ణమూర్తి, చంద్రాయునిపల్లి చంద్ర, కోవెలగుట్టుపల్లి పెద్దన్న, వెంకటగారిపల్లి తెదేపా నాయకులు ఓబులేసు, బోరురమణ, గసిగవారిపల్లి చంద్ర, బాలచంద్ర, నారాయణస్వామి, కేశప్ప, మనోహర్ పాల్గొన్నారు.

## న్యాయవాదులపై దాడులు ఖండిస్తూ....

**- బళ్లారిలో న్యాయవాదుల భారీ ప్రతిఘటన**

బళ్లారి, డిసెంబర్08, ప్రభాతవార్త;


బళ్లారిలో న్యాయవాదుల నిరసన ప్రదర్శన దృశ్యం

రాష్ట్రంలో న్యాయవాదులపై వరుస దాడుల ఘటనను ఖండిస్తూ బళ్లారి జిల్లా న్యాయవాదుల సంఘం నేతృత్వంలో వందలాది మంది న్యాయవాదులు జిల్లా కోర్టు కాంప్లెక్స్ నుంచి ర్యాలీగా బయలుదేరి జిల్లాధికారి కార్యాలయానికి చేరుకొని ప్రతిఘటన చేపట్టారు. చిక్కమంగళూరులో పోలీసులు న్యాయవాదిపై హెల్మెట్ ధరించలేదంటూ కేసు నమోదు చేశారని, తాను జరిమానా చెల్లిస్తానని చెప్పినప్పటికీ పోలీసులు సదరు న్యాయవాది ద్విచక్ర వాహనం తాళాన్ని తీసుకున్నట్లు, దీనిపై ప్రశ్నించిన న్యాయవాదిపై అనవసరంగా దౌర్జన్యం జరిపారని, అనంతరం జరిగిన పరిణామంలో న్యాయవాదులు పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా జరపగా, అక్కడ కూడా న్యాయవాదులపై పోలీసులు లాఠీలతో చితకబాదారని, తాజాగా కలబుర్గిలో మరొక న్యాయవాదిపై దుండగులు దాడి జరిపి హత్య చేయడం జరిగిందని, వరుసగా న్యాయవాదులపై దాడులు జరగడంతో తమకు రక్షణ లేకుండా పోయిందని, ప్రతిఘటనకు నేతృత్వం వహించిన జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.ఎర్రెగౌడ, ఉపాధ్యక్షుడు ఎం.నాగరాజునాయక్, బి.రవీంద్రనాథ్‌లు ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయ వ్యవస్థకు రక్షణ లేకుండా పోయిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదులపై నిరంతరం దాడి ఘటనలు జరుగుతున్నా న్యాయవాదుల సంరక్షణ చట్టాన్ని జారీలోకి తీసుకురాకుండా కాలయాపన చేస్తున్నదని తెలిపారు. న్యాయ వ్యవస్థలో న్యాయవాదులు కక్షిదారులపరంగా కోర్టుల్లో న్యాయం కోసం నిరంతరం తమ కార్యకలాపాలు చేసుకుంటున్నట్లు, అయితే న్యాయవాదులపై అమానుషంగా దాడి, హత్యలాంటి చర్యలకు పాల్పడుతుండడం ఖండనీయమని, తక్షణమే న్యాయవాదుల సంరక్షణ చట్టం జారీలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈనెల 7వ తేదీన కలబుర్గిలో న్యాయవాది ఈరన్నగౌడపాటిల్‌పై బహిరంగ స్థలంలో దుండగులు దారుణంగా దాడి జరిపి హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల్ని కలిచివేసిందని, న్యాయవాదులకు భద్రత లేకుండా పోయిందని, మైసూరులో ఆగస్టు 12వ తేదీన జరిగిన రాష్ట్ర న్యాయవాదుల సమ్మేళనంలో ముఖ్య మంత్రి సిద్ధరామయ్య న్యాయవాదుల సంరక్షణ చట్టాన్ని రూపొందించి జారీలోకి తీసుకొస్తామని ప్రకటించారు. అయితే నేటికీ దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విషాధకరమని వారు పేర్కొన్నారు. సుమారు రెండు గంటలసేపు న్యాయవాదులు కోర్టు కార్యకలాపాలు బహిష్కరించి ర్యాలీ ప్రదర్శనలో పాల్గొనడంతో నగరంలో వివిధ రోడ్లపై కొంతసేపు ట్రాఫిక్ స్తంభించింది. ప్రతిఘటనలో భాగంగా జిల్లాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంలో పదాధికారులు త్రివేణిపత్తార్, కె.ఎన్.వీరేష్, మురళీమోహన్, ఎస్.సత్తార్, బసవరాజ్, బి.వీరన్నగౌడ, మురుగేష్, ఎ.దుర్గప్ప, కెటిఆర్ విజయ్‌కుమార్, మహ్మద్‌ముర్తూజా అలీ, జయశ్రీ తదితర వందలాది మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

